# స్టెనో వేకెన్సీ

— రచన: శ్రీ వై. వి. రాజారావు. —



ఆ ఆఫీసులో 'స్టెనో' వేకెన్సీ వుందని యెవరో చెప్పారు. అడ్రసు తీసుకొని అతడికి థ్యాంక్స్ చెప్పి వచ్చేశాను. ఉన్న వుద్యోగం పోయి అప్పటికీ సరిగ్గా నాలుగోరోజు. నెల నెలా పంపవలసిన డబ్బు ఆ నెల యింటికి పంపలేకపోయాను. దానికి యెంతో చింత చేస్తూనే వున్నాను ప్రతిరోజూ!—

ఆ ఆఫీసుకి వెళ్ళాను చేతిలో సర్టిఫికేట్స్ షార్టాండ్ బుక్, పెన్సిల్, అప్లికేషన్స్‌తో సహా! ఎదురుగా ఓ లావుపాటాయన జుబ్బా వేసుకొని కళ్ళజోడు పెట్టుకొని కూర్చున్నాడు. మేనేజర్ కాబోలు అనుకున్నాను. అడుగగా తెలిసింది అతడు అకౌంటెంట్ అని! ఉన్న విషయం చెప్పాను. అంతా విని ప్రక్కనే వున్న వో రూమ్ చూపించి 'లోపల మ్యానేజర్ వున్నారు. వెళ్ళి అప్లికేషన్ యివ్వండి' అన్నాడు. అతడికి థ్యాంక్స్ చెప్పి స్ప్రింగ్ డోర్స్ తెరుచుకొని రూమ్‌లోకి వెళ్ళి 'గుడ్ మార్నింగ్ సార్!' అన్నాను.

ఆయన స్మైలింగ్ ఫేస్‌లో నన్ను విష్ చేసి, యెదురుగావున్న చేర్ చూపించి కూర్చోమని సైగ చేశారు. నేను ఆ చేర్‌లో కూర్చొని వచ్చిన విషయం చెప్పి అప్లికేషన్ యిచ్చాను. అంతా చదివాడు. తరువాత సర్టిఫికేట్స్ చూపించాను. తరువాత రెండు లెటర్స్ డిక్‌టేట్ చేశాడు. షార్ట్ హాండ్ బుక్‌లో నోట్ చేసుకొన్న వెంటనే కాలింగ్ బెల్ కొట్టగా వో ప్యూన్ వచ్చాడు. నన్ను చూపించి వాడితో, ఈయనకు శకుంతల కూర్చొన్న సీటు చూపించి ఆవిడను వో రెండు వైట్‌షీట్స్ ఈయనకు యిచ్చి 'టైప్‌రైటర్' కూడా యివ్వాలని చెప్పు అన్నాడు. నన్ను చూచి 'గో విత్ హిమ్' అన్నాడు. వాడు ముందు నేను వెనక బయట వున్న హాల్లోనికి వచ్చాం!

ఆ హాల్లో వో కార్నర్‌లో వుంది టైపిస్ట్ సీట్లో వో గర్ల్! ముందు వో టైప్‌రైటింగ్ మిషన్!. నన్ను చూస్తూనే ఆవిడ

యెందుకో చాలా భయపడినట్లు అగుపించింది!. ఎందుకో మొదట్లో అర్థం కాలేదు నాకు.

మ్యానేజర్ చెప్పింది ఫ్యూన్, ఆమెకి చెప్పాడు. ఆమె అయిష్టంగానే వాడు చెప్పినట్లు చేసింది. ఆ సీట్ ఖాళీచేసి కొంచెం దూరంగావున్న చేర్‌లో కూర్చొంది! ఆమె ఫేస్ యెందుకో చాలా విచారంగా మారిపోయింది!

నేనా రెండు లెటర్స్ టైప్‌చేసి తీసుకొనిపోయి రూమ్‌లోవున్న మ్యానేజర్ చేతికిచ్చాను. నేను రూమ్‌లోకి పోయేటప్పుడు ఆవిడ వైపు చూచాను. ఆవిడ యెందుకో పాపం యేడుస్తోంది! నావైపు చూచి కర్ఛీప్‌తో కళ్ళు తుడుచుకొంది.

నేను టైప్ చేసిన లెటర్స్ చూశాక ఆ మ్యానేజర్ నాతో, శాలరీ యెంత కావాలని అడిగాడు.

'స్టార్టింగ్‌లో రు. 175/- ఇవ్వం'డన్నాను.

'సరే. అయితే రేపే డ్యూటీకి రా!' అన్నాడు.

'థ్యాంక్స్ సార్!' అని చెప్పి మరీ హాల్లోకి వచ్చాను.

ఇంతలో ఆవిడ విషయంలో సందేహం వచ్చింది. అకౌంటెంట్‌ను అడిగి తెలుసుకొందామని; ఆయన దగ్గిరికి పోయి 'సారు వో చిన్న సందేహం!!! అన్నాను.

'ఏమిటి?' అన్నాడు అతడు.

'సారు! సపోజ్ నేను జాయిన్ అవుతే, యిప్పుడు పని చేస్తున్న అమ్మాయిని తీసేస్తారా సారు? అని' అడిగాను.

'అవును, ఈ పోస్ట్ వేకెంట్ అయి ఇరవై రాజులయింది! ఈ అమ్మాయికి అంత ఎక్స్‌పీరియన్సు లేదు. అంచేత ఆఫీస్ వర్కు సఫురు కాకుండా వుండాలని ఈ అమ్మాయిని అపాయంట్ చేశాం! అన్నారు.

అప్పుడర్థమయింది. ఆ అమ్మాయి యింతవరకూ ఫీల్ చేస్తున్నదానికి కారణం 'అయ్యోపాపం'' అనిపించింది! ఆ అమ్మాయి పొజిషన్ చూచి. కానీ, యిక్కడ నా పరిస్థితీ అట్లాగే వుంది, ఇదో పెద్ద సమస్యగా తయారయింది! ఎటు చేయడానికి తోచలేదు నాకు. అనుకోకుండా వచ్చినఛాన్స వదలుకోవడమూ లేక ఆవిడ సంగతి మనకెందుకు లెమ్మని జాయిన్ కావడమా? పాపం అవిడ పరిస్థితి యెలాగుందో తెలుసుకొనే అవకాశం వస్తే బాగుంటుందన్నాను.

ఇంతలో అదృష్టం కొద్దిలంచ్ అవర్ టైమ్ అయింది. క్రిందనే వున్న క్యాంటీన్‌కు వచ్చింది, ఆ అమ్మాయి. కాఫీ కప్పుచేతిలోనే పట్టుకొని అవిడ చెంతకెల్లి 'సారీ ప్లీస్ ఎక్స్‌క్యూస్ మి! మీరేమీ అనుకోకపోతే! మిమ్ములను వో రెండు ప్రశ్నలడగాలను కొంటున్నాను.' అన్నాను.

'ఏమిటి?' అంది శకుంతల నావైపు అయిష్టంగా.

'నాకు మీ పరిస్థితి అంతా అర్థమయింది. సపోస్ మీకీ వుద్యోగం పోతే మరీ వెంటనే దొరుకుతుందని హోప్ వుందా? మీయింటిలో యెంతమంది వుంటున్నారు? ఉద్యోగం లేకపోతే మీరు చాలా యిబ్బంది పడతారా

దయచేసి చెప్పండి నన్ను మీ స్వంత బ్రదర్‌గా ట్రీట్ చేసి!' అన్నాను.

'ఏం మీరంత త్యాగపురుషులా? చెప్పండి నాకోసం మీకిప్పుడు వచ్చిన ఛాన్సును వదులుకో గలరా! అంటూ అడిగింది యెంతో కోపంగా నావైపు చూస్తూ కళ్ళంతా పెద్దవి చేసి!

'దయచేసి నేనడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి!' అన్నాను శాంతంగా శకుంతల నుద్దేశించి!

'అవును మీరు జాయిను కాకపోతే నాకీ వుద్యోగం కంటిన్యూ అవుతుంది! లేదా ఈ రోజే యింటికి పంపిస్తారు. ఇంటి దగ్గిరవున్న మా మదర్, నేనూ మరీ ఎంతో కష్ట పడవలసి వస్తుంది! మాకు యిదితప్ప వేరే ఆధారమే లేదు! ఏం చాలా? యింకా చెప్ప మన్నారా!' అంది ఈసారి కూడా కోపంగానే!

'చాలు శకుంతలాదేవిగారు! ఇక మీరేం చెప్పవలసి ది లేదు. నాకు బహుశ యిబ్బందిగా వున్నా మీకోసం, మీ ఫ్యామిలీకోసం నేను మీ మంచికోరి ఈ వుద్యోగాన్ని రెఫ్యూస్ చేస్తున్నాను మీరు యిలాగే కంటిన్యూ కావచ్చు నేను వొకరి జీవిత మార్గానికి అడ్డుగా మాత్రం రాదలచుకో లేదు''అని చెప్పి క్యాంటీను నుండి బయటికి రాబోయాను.

ఇంతలో వినండి! మిస్టర్ లేన్, మీరింత మంచివారని! నేను మీ గుణం తెలుసుకో కుండా కోపంలో నోటికొచ్చినట్లు వాగేశాను. 'దయచేసి నన్ను క్షమించండి అంది శకుంతల.

* నాణ్యతకూ
* నమ్మికకూ
* మన్నికకూ
* సరైన కొలతకూ.

BRITEX

బ్రైటన్ బనియన్లు
ప్రసిద్ధిచెందినది.
ఎల్లప్పుడూ వీటినే ఉపయోగించండి.
బ్రైటన్ నెట్టర్స్.
మరకడై వీధి : : తిరుపూరు-4 (S I)

'దానికేం పరవాలేదు! కనీసం వో పూర్ ఫ్యామిలీకోసం ఈ మాత్రం త్యాగం చేశానన్న సంతోషమన్నా నాకు దక్కింది! అంతేచాలు అన్నాను అంటే! ఆవిడ సంతోషానికి మేర లేక పోయింది.! నాకు మరీ మరీ థ్యాంక్స్ చెప్పింది!

ఆఫీసికు వెళ్ళి మ్యానేజరుతో రీజను చెప్పి 'ఆయామ్‌సారీ' యింకొకరి ప్లేస్‌లో నేను రావడం నావల్ల మరొకరు టర్మినేట్ కావడం నా యిష్టంకాదన్ను వప్పుకోదు, కాబట్టి నేను జాయిను కాలేను ప్లీజ్ ఎక్స్‌క్యూస్ మి! 'అని చెప్పి బయటికి వస్తున్న నన్ను ఆశ్చర్యంగా మ్యానేజరు, సంతోషంగా శకుంతలా చూడసాగారు నావైపు. అంతే స్టెనో వేకెన్సీ ఆఫీసులో యింకా అలాగే వుంది యిప్పటికీ